

# డాక్టర్లకు అండగా వుంటా..

- ముని్సపల్ చైర్మన్ కాపు సీతా లక్ష్మి
- సీనియర్ 20 మంది ప్రముఖ వైద్యులకు ఘనంగా సత్కారం

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ డాక్టర్స్ డే వేడుకలు

**శామ్, జూలై02(కెరటం ప్రతినిధి)**

జూలై 1వ తేదీ జాతీయ డాక్టర్స్ డే పురస్కరించుకొని శనివారం రాత్రి లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో లక్ష్మీదేవీపల్లి నలందా జూనియర్ కళాశాల నందు కొత్తగూడెంలో ఉన్న 20 మంది ప్రముఖ డాక్టర్స్ ను శాల్, జ్ఞాపిక, పూల మొక్కలను అందచేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ కాపు సీతా లక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో ప్రజలు డాక్టర్సను దేవుళ్ళుగా కొలుస్తారని, అలాంటి దేవుళ్ళను మనం ఎంతగానో గౌరవించుకోవాలని అన్నారు. దేశ వ్యాప్తంగా డాక్టర్స్ డేను లయన్స్ క్లబ్ సంస్థలు ప్రత్యేక వేడుకగా నిర్వహిస్తూ డాక్టర్సను సత్కరించడం అభినందనీయం అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా








విజృంభించిన కాలంలో డాక్టర్స్ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తాము చనిపోతూ ప్రజల ప్రాణాలను కాపాడారన్నారు. అలాంటి డాక్టర్లను మనం గౌరవిస్తూ అండగా నిలవాలని అన్నారు. వారు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను తప్పకుండా పై అధికారుల దృష్టికి అదేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా తన వంతుగా తప్పక కృషి చేస్తానని వారు అన్నారు. డాక్టర్లు తమ వద్దకు వచ్చే రోగుల విషయంలో వారిని పలకరించే విధానంలోనే సగం రోగం నయం అవుతుందని అన్నారు. వైద్యో నారాయణో హరి అనే నానుడిని తలపించే విధంగా డాక్టర్లు ఉండగలిగితే మన బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అన్ని సరియైన లబ్దిదారులకు అంది ఆరోగ్య తెలంగాణ దిశగా మన రాష్ట్రం మనవాభివృద్ధి సూచిలో ఇతర రాష్ట్రాలకు దిక్సుచిగా నిలుస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిధులుగా లయన్స్ మోరిషెట్టి మోహన్ రావు, వివేక వర్ధిని విద్యా సంస్థల చైర్మన్, లయన్ ఎం.వి.ఎస్ చౌదరిలు మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రాణాలను కాపాడి నిలబెట్టిన ప్రయత్నించిన డాక్టర్సను ఫీజులు చెల్లించే సందర్భంలో డాక్టర్సను బెదిరించటం ఆస్థి నష్టం కలిగించటం లాంటి చర్యలు ఈ సమాజంలో నిత్యకృత్యం అయినవని, ఇట్టి పనులకు పాల్పడే వారిపై ప్రభుత్వం నూతన చట్టాలను ప్రవేశపెట్టి డాక్టర్ల సంరక్షణ బాధ్యతను చూసుకునే ప్రయత్నం చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిలుగా కొత్తగూడెం పట్టణ ప్రముఖ డాక్టర్ నాగరాజు, డాక్టర్ బాబురావు, డాక్టర్ అయ్యప్ప రాజశేఖర్, డాక్టర్ పుష్పలత, డాక్టర్ మహమ్మూద్ పాషా, డాక్టర్ బిందుపల్లవి మట్లాడుతూ ప్రాణాలను నిలబెట్టే డాక్టర్స్ పట్ల జరుగుతున్న భౌతిక దాడులను ప్రజా ప్రతినిధులు, నాయకులూ ఎప్పటికప్పుడు ఖండించాలన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం అద్యక్షులు షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు పల్లపోతు శ్రీనివాస్, కూర శ్రీధర్ ,కొయ్యాడ నగేష్ మన్నెం జవహర్ రెడ్డి, లగడపాటి రమేష్, చెరుకు శ్రీనివాస్, బీఆర్ఎస్ యూత్ నాయకులు మూడ్ జయరామ్ నాయక్, మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.




## నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు బీఎస్పీకే ఉంది

**శామ్, జూలై02(కెరటం ప్రతినిధి)**

తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగూడెం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.కొత్తగూడెం మున్సిపాలిటీలో పరిధిలోని ఒకటో వార్డు బూడిదగడ్డలో ఆదివారం ఇంటింటికి బీఎస్పి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో సమస్యలు తీవ్రంగా ఉన్నాయని,వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే వనమా విఫలమయ్యారని విమర్శించారు.ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన ప్రతిపక్ష పార్టీలు సైతం ఏ రోజు రోడ్డెక్కి నిరసనలు చేసిన పాపను పోలేదని అన్నారు మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకంగా ఛైర్ పర్సన్ వాహనానికి అద్దె చెల్లిస్తున్నారని ఇది సరైంది కాదని,ఛైర్ పర్సన్ వాహనానికి అద్దె చెప్పింపు పై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు.అధికార బీఆర్ఎస్ ఆగడాలను ఎండకడుతూ బీఎస్పి పార్టీ పోరాటాలు చేస్తూనే ఉందని అన్నారు.కొత్తగూడెం నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అడిగే హక్కు ఒక్క బీఎస్పీ పార్టీకే ఉందని అన్నారు.ప్రజలు కూడా విజ్ఞతతో తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకొని సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీని గెలిపించాల్సిన బాధ్యత నియోజకవర్గంలోని ప్రతి ఒక్క ఓటరుదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,జిల్లా కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్,అల్లకొండ శరత్,జర్పుల కళ్యాణ్,గూగులోత్ కళ్యాణ్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

